ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

నిర్మల్ అర్బన్, ఆగస్టు 29 : నిర్మల్ పట్టణంలోని ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజా న్ అహ్మద్ ద్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. క్రీడా రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనం తరం జిల్లాలోని వివిధ శాఖల అధికారులను పరి చయం చేసుకుని పలు క్రీడలను ప్రారంభిం చారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీకాంత్, డీఆ ర్‌డీవో విజయలక్ష్మీ ఆయా శాఖల అదికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్ : క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజా న్ అహ్మద్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించా లని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. మేజర్ ద్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్స వాన్ని ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అదికారి శ్రీకాంత్, ఒలంపిక్ అసోసియేషన్ కన్వినర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా క్రీడా సీనియర్ అధి కారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భైంసా, ఆగస్టు 29 : క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడుతాయని ఏఎస్పీ అవినాశ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని వేదం పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఇక్కడ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్, ఆగస్టు 29 : విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించాలని దిలావర్‌పూర్ ఎస్ఐ రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్ర మైన దిలావర్‌పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠ శాలలో, సిర్గాపూర్‌లోని ప్లేయర్ పాఠశాలలో ధ్యాన్ చంద్ జయంతి, క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్లేయ ర్ పాఠశాల కరస్పాండెంట్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

నేరడిగొండ, ఆగస్టు 29 : మండలంలోని కస్తూ ర్బా గాంధీ విద్యాలయంలో నిర్వహించిన జాతీ య క్రీడా దినోత్సవంతో పాటు తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇచ్చోడ(సిరికొండ), ఆగస్టు 29 : సిరికొండ మండలంలో రాయిగూడ ఆదర్శ ఉన్నత పాఠ శాల (బాలుర)లో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పీఎస్ హెచ్ఎం తుకు డోజీ, హెచ్‌డబ్ల్యూవో విజయ ప్రకాశ్, గణేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు అందజేత

బోథ్, ఆగస్టు 29 : సొనాల జిల్లా పరిషత్ సెకం డరీ పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల అరుణ్‌కుమార్ క్రీడా పరికరాలు అందజేశారు. సొనాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం యువ శక్తి యూత్ సభ్యులు వాలీబాల్ కిట్ అందజే శారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు తుల హరీశ్, ఉపాధ్యక్షుడు గాజుల సుగుణాకర్, సందీప్, హరికిరణ్, శ్రీనివాస్, మహేశ్, శరత్, గణేశ్, రాము, లక్ష్మణ్, సిద్ధు పాల్గొన్నారు. సాయినగర్ కాలనీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్ని కల్లో ప్రత్యేక వార్డుగా గుర్తించి ఓటరు జాబితా తయారు చేయాలని కోరుతూ గురువారం మాజీ వార్డు సభ్యులు ఎంపీడీవో జీవన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హసీబ్, రాజేందర్, జూనెద్, మున్సిఫ్, ప్రేమ్‌సింగ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. సొనాలలోని వివేకానంద పాఠశాలలో తెలు గు భాషా దినో త్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రప టాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు కృష్ణ చైతన్య, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 29 : నిర్మల్ పట్టణం లోని ఆల్ఫోర్స్, విజ య, వాసవి పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినో త్సవం, తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్, గిడుగు రామమూర్తి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు.

లక్ష్మణచాంద, ఆగషుస్టు 29 : మండలంలోని మల్లపూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడాది నోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు.

తలమడుగు, ఆగస్టు 29 : మండలంలోని కజ్జర్ల ప్రాథమిక పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యా యురాలు కొమ్ము జ్యోతి మాట్లాడుతూ విద్యా ర్థులు క్రీడల్లో రాణించాలన్నారు.

సమస్యల పరిష్కారానికి 'ఇందిర ఫెలోషిప్'

మాట్లాడుతున్న సీతక్క

ఉట్నూర్, ఆగస్టు 29 : సమస్యల పరిష్కారానికి ఇందిర ఫెలో షిప్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా మంత్రి సీతక్క, ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. ఇందిర ఫెలోషిప్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా జరిగిన బాలవికాస్ కేంద్రంలో మూడు రోజులపాటు జరిగిన క్యాంప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మహిళలు అన్ని రకాలుగా అణచివేతకు గురవు తున్నారన్నారు. వారికి చేయూత నివ్వడంతో పాటు, అప్పటి నుంచి మహిళల కోసం ఈ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో పలువురు నాయకురాళ్లు, సభ్యులు పాల్గొన్నారు.

కళాశాల సమస్యలు పరిష్కరిస్తాం

ఉట్నూర్, ఆగస్టు 29 : ఉట్నూర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం ఎమ్మెల్యేను అధ్యాపకులు మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళాశాలకు ప్లేగ్రౌండ్, ప్రహరీ, స్పోర్ట్స్ కిట్స్, కంప్యూటర్ ల్యాబ్ మంజూర్‌కు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యపకులు, సిబ్బంది ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నేరడిగొండ, ఆగస్టు 29 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుం బాలకు గురువారం బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదేశాల మేరకు మండలంలోని బుద్ధికొండ, కుమారి గ్రామాల్లోని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్య క్రమంలో కుమారి పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్, వైస్ ఎంపీపీ ఎలేటి మహేందర్‌రెడ్డి, నేరడిగొండ, కుమారి పీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పందరి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరిత చంద్రశేఖర్‌యాదవ్, నాయకులు రాథోడ్ సురేందర్, కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

కుభీర్, ఆగస్టు 29 : మండలకేంద్రం కుభీర్‌లోని ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సునీల్ కుమార్ స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకు న్నారు. కాగా గురువారం కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

కొనసాగుతున్న రుణమాఫీ సర్వే

బేల, ఆగస్టు 29 : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రేషన్‌కార్డు లేని రైతుల రుణమాఫీకి సంబంధించి సర్వేను చేప డుతున్నారు. రైతులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడమే కాకుండా కుటుంబ సభ్యుల ఫొటోలను అప్‌లోడ్ చేస్తున్నారు. మండల నోడల్ ఆఫీసర్ సరిత మాట్లా డుతూ రేషన్ కార్డు లేని రైతుల రుణమాఫీ కోసం లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.

పని ప్రదేశాల్లో జాగ్రత్తలు పాటించాలి

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 29 : పని ప్రదేశాల్లో కార్మికులు జాగ్రత్తలు పాటించాలని ఆదిలాబాద్ జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఇప్ప ముత్యంరెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ రంగ, ఫారెస్టు, బీడీ కార్మికులకు కార్మిక చట్టాలు, కార్మికులకు సామాజిక భద్రత పథకాలపై అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సహాయకాధికారి రాజలింగం, భైంసా లేబర్ అధికారి వినోద్‌కుమార్, పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ మేనేజర్ మోతె రాజు, దుర్గం శ్రీకాంత్, సిబ్బంది, యూనియన్ నాయకులు కొమ్ము గీత, తాళ్ల సంజీవ్, వివిధ గ్రామాల నుంచి వచ్చి శిక్షణ పొందుతున్న జిల్లా కార్మికులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 29 : నిర్మల్‌ను ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దామని జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్ అన్నారు. గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు, ఏఎన్‌ఎంలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్‌ను నివారించేందుకు అంగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. హెచ్ఐవి బాధితులకు మందులు అందుబాటు లో ఉన్నాయన్నారు. బాధితులపట్ల వివక్ష మూపరాదన్నారు. ఈ సమావేశంలో లెప్రసీ ఎయిడ్స్ నివారణ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల ప్రొగ్రాం అధికారి నాగరాజు, డా. రాజారమేశ్, జిల్లా మీడియా అధికారి బారె రవీందర్, సంతోష్, ఐసీటీసీ కౌన్సిలర్లు సుదర్శన్, శ్రీనివాస్, రామచంద్ర తదితరులు ఉన్నారు.

నిర్మల్‌లో 31న ఉద్యోగ మేళా

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 29 : నిర్మల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు శనివారం నిర్మల్ మినిస్టేడియంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వా అగ్రోటెక్ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్, టీం లీడర్ ఉద్యోగాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగమేళాకు హాజరు కావాలన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

దస్తురాబాద్, ఆగస్టు 29 : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను గురువారం తహసీల్దార్ సర్ఫ రాజ్ నవాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజనాన్ని, వంట గదిని, కూరగాయాలను, గోదాంను తనిఖీచేసి పరిశీలించారు. అనం తరం విద్యార్థులతో మాట్లాడారు.

ఉచిత కంటి పరీక్షలు

నార్నూర్, ఆగస్టు 29 : మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. 263మంది విద్యార్థులకు కంటి పరీ క్షలు చేశారు. 10మంది విద్యార్థుల కంటి సమస్యను గుర్తిం చారు. వారికి త్వరలోనే ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తా మని వైద్యాధికారులు మనోజ్, రాజమణి తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, పీడీ ఆడే విశ్వ నాథ్,సిబ్బంది విలాస్, సురేశ్, మాయ ఉన్నారు.

ముగిసిన కేఆర్ఈఎస్‌టీ ప్రోగ్రామ్

బాసర, ఆగస్టు 29 : బాసర ఆర్జీయూకేటీలో నిర్వహిస్తున్న కాకతీయ సాండ్‌బాక్ యొక్క కన్వల్ రేఖీ రూరల్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ సెంటర్ యువ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ ముగిసినట్లు ఆర్జీయూకేటీ అధికారులు తెలిపారు. ఈ నెల 10న ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గురువారం ముగిసిందన్నారు. విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, ఇంటె న్స్‌షిప్, వర్క్‌షాప్, టెక్నికల్ బూట్‌క్యాంప్‌లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ అధికారులున్నారు.

మూగజీవాలకు అంత్యక్రియలు

బాసర, ఆగస్టు 29 : బాసర ఐఐటీ మైలాపూర్ రోడ్డుపై మృతి చెందిన మూగ జీవాలు ఉండడంతో సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ కే. గణేష్ అంత్యక్రియలు నిర్వహించారు. సమాచారం అందుకున్న వెంటనే మానవత్వంతో స్పందించి ఈవో గోవిం దరాజు, బిల్ కలెక్టర్ వంశీలతో కలిసి ఎస్ఐ హిందూ సంప్ర దాయం ప్రకారం అంత్యక్రియలను నిర్వహించారు. ఈయన వెంట స్థానికుడు మమ్మాయి గంగాధర్, తదితరులున్నారు.

ఏఈవోకు సన్మానం

ముథోల్, ఆగస్టు 29 : మండలంలోని బోరిగాం గ్రామంలో ఏఈవో రిషికేష్‌ను గురువారం మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ సాయన్న, నాయకులు గైని భోజన్న విఠల్ కాంబ్లే, లక్ష్మణ్, ఫిరాజీ, సాయికిరణ్ గంగాధర్, లింగం, హన్మండ్లు, అనిల్, అంజయ్య, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు, యువ కులు పాల్గొన్నారు.

రైతు వేదికలో ఆగ్రో డీలర్ల సమావేశం

భైంసాటౌన్, ఆగస్టు 29 : మండలంలోని వానల్‌పాడ్ రైతు వేది కలో గురువారం తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆగ్రో డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు టీజీ సీడ్స్‌నే కొనుగోలు చేయాలని సూచించారు. టీజీ సీడ్స్ నాణ్య మైనవిగా, అందుబాటు ధరలో ఉంటాయన్నారు. రైతుల సౌక ర్యార్థం అన్ని మండలాల్లోని పీఏసీఎస్, డీసీఎంఎస్, ప్రభుత్వ రంగ డీలర్స్ వద్ద టీజీ సీడ్స్ శనగ విత్తనాలు, అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయధికారి అంజీప్రసాద్, ఏడీఏ వీణా, భైంసా మార్కెట్ మాజీ చైర్మన్ ఆనంద్‌రావుపటేల్, మాజీ ఎంపీపీ రాంచంద్రరెడ్డి, రాజేశ్వర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బాసర ఆలయ హుండీ లెక్కింపు

బాసర, ఆగస్టు 29 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ హుండీలను గురువారం లెక్కించినట్లు ఆలయాధికారులు తెలి పారు. భక్తులు 79 రోజులుగా అమ్మవారికి సమర్పించిన హుండీ కానుకలు ఈ విధంగా ఉన్నాయి. నగదు రూ. 99లక్షల 17వేల 200, మిశ్రమ బంగారం 116గ్రాములు, మిశ్రమ వెండి 4కిలోల 700గ్రాములు, విదేశీ కరెన్సీ 35నోట్స్‌గా సమ కూరినట్లుగా అధికారులు తెలిపారు. ఈ ఆలయ లెక్కింపులో ఏఈవో సుదర్శన్‌గౌడ్, దేవస్థాన వైదిక, పరిపాలన సిబ్బంది, యూబీఐ బ్యాంక్ సిబ్బంది, వాగ్దేవి సోసైటీ సభ్యులు, శివరా మకృష్ణ భజన మండలీ, సేవాసమితి సభ్యులు, రాజన్న సిరి సిల్ల, నిర్మల్ జిల్లాల సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రతను పాటించాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 29 : గ్రామాల్లో పరిశుభ్రతను పాటించాలని, వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంద్రవెల్లి పీహె చ్‌సీ వైద్యుడు శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బోడ్డిగూడ గ్రామంలో ఇంద్రవెల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి రాఫిడ్ ఫివర్ సర్వే నిర్వ హించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పవార్ సురేశ్, ఎంఎల్‌హెచ్‌పీ పూజా, ఏఎన్ఎం సేవంత, జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

బోథ్, ఆగస్టు 29 : మండలంలోని కస్గుట్ట గ్రామానికి చెందిన ఆకుల నడ్పన్న(80) గురువారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..నడ్పన్న భార్య కొన్నేళ్లుగా పక్షవాతంతో బాధ పడుతున్నది. పలు దవాఖానల్లో చూయించినా ఆరోగ్యం మెరు గుపడలేదు. దీంతో భార్య పరిస్థితి చూడలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ

నేరడిగొండ, ఆగస్టు 29 : మండలంలోని రాజురా గ్రామానికి చెందిన జాదవ్ ఓమేశ్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో రాణించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈసందర్భంగా క్రీడాకారులను నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజల్ అహ్మద్ సన్మానించారు. ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందజేశారు. క్రికెట్ కోచ్, క్రికెట్ అకాడమీ చైర్మన్ సుదర్శన్ జాదవ్‌ను అభినందించారు.

అంతర్గాంలో 105 మందికి పరీక్షలు

భీంపూర్, ఆగస్టు 29: భీంపూర్ మండలం అంతర్గాం గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 105 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజే శారు. ఈ శిబిరంలో వైద్యాధికారి నిఖిల్‌రాజ్, హెచ్ఈవో జ్ఞానే శ్వర్, సిబ్బంది మాయావతి, భాగ్యవతి, సుజాత, రమ, అన సూయ, కవిత, గంగుబాయి, జనాబాయి తదితరులున్నారు.

సీజ్ చేసిన ఇసుకకు వేలం

భైంసా, ఆగస్టు 29 : పట్టణంలో సీజ్ చేసిన ఇసుకకు గురు వారం అధికారులు వేలం పాట నిర్వహించారు. మొత్తం 930 క్యూబిక్ మీటర్ల ఇసుకను సీజ్ చేసి వేలం వేయగా రూ.5 లక్షల 97 వేలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ వేలం వేసిన వారిలో డిప్యూటీ తహసీల్దార్ అశోర్, ఆర్ఐ జైరావ్ తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

ఉట్నూర్, ఆగస్టు 29 : అంగన్‌వాడీ సెంటర్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారి సబిత అన్నారు. గురు వారం స్థానిక ఐటీడీఏ ప్రాంగణంలోని దర్బార్‌హాల్‌లో ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల ప్రాజెక్ట్‌ల సమావేశంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రంలో ప్రాజెక్ట్ అధికారులు, సిబ్బంది తదిత రులున్నారు.

భీంరావు సేవలు మరువలేనివి

ఉట్నూర్, ఆగస్టు 29 : మొదటి గిరిజన మంత్రిగా కోట్నాక్ భీంరావు ఆదివాసీలకు చేసిన సేవలు మరువలేనివని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటే ల్‌లు అన్నారు. గురువారం 22వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎస్‌సీ కమీషన్ మాజీ సభ్యు రాలు కుమ్ర ఈశ్వరిబాయి, ఏజెన్సీ అదనపు వైద్యాధికారి మనో హర్, ఆత్రం భాస్కర్, కోట్నాక్ భీంరావు తనయుడు రమేష్, కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు బొంత ఆశారెడ్డి, మర్స కోల తిరుపతి, ఆదివాసీ నాయకులు, యువత పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, తుండుదెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావులు ఎన్‌టీఆర్ చౌక్‌లో కోట్నాక్ భీంరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్రం తిరుపతి, రవీందర్, ఆదివాసీ నాయకులు ఉన్నారు.

పారిశుధ్య పనులు

నార్నూర్, ఆగస్టు 29 : గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మ రంగా కొనసాగుతున్నాయని ఎంపీవో స్వప్నశీల అన్నారు. గురు వారం మండలంలోని భీంపూర్, తాడిహత్నూర్‌తో పాటు పలు గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామాల్లో చేత్త సేక రణ,పిచ్చిమొక్కల తొలగింపు, కోర్లినేషన్, డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్,శం కర్,కార్మికులు ఉన్నారు.

బజార్‌హత్నూర్ పీహెచ్‌సీలో మందులు లేక ఖాళీగా దర్శనమిస్తున్న స్టోర్ రూం

మందుల కొరత

ప్రైవేట్ దవాఖాన బాట పడుతున్న రోగులు

బజార్‌హత్నూర్, ఆగస్టు 29 : బజార్‌హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత వేధిస్తున్నది. నిత్యం వందల సంఖ్యలో రోగులు దవాఖానకు వస్తుంటారు. జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనాలతో వస్తున్న రోగులతో దవాఖాన కిక్కిరిసిపోతున్నది. మరో పక్క మందులు, గ్లూకోజ్ బాటిళ్లు లేకపోవడంతో గురువారం బోథ్ మండలంలోని సోనాల పీహె చ్‌సీ నుంచి మందులు తెచ్చి వైద్య సేవలు అంది స్తున్నారు. కాగా.. ఇద్దరు ఫార్మాసిస్ట్‌లు, ఇద్దరు అటెండర్లు, సీహెచ్‌వో పోస్టులు ఖాళీ ఉండడంతో 24 గంటలు వైద్యం అందించడానికి ఇద్దరు వైద్యా ధికారులు మాత్ర మే ఉండడంతో రాత్రివేళల్లో సేవలు అందడం లేదు. అధికారులు దృష్టిసా రించి మందులు, సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. తొందరలోనే

సోనాల నుంచి మందులు తెస్తున్న అటెండర్

మందులు, సిబ్బంది కొరత లేకుండా చూస్తామని వైద్యాధికారి భీంరావు తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

కుంటాల, ఆగస్టు 29 : అంకితభావంతో పనిచే స్తేనే సమాజంలో గుర్తింపు ఉంటుందని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని లింబా (కే) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న మిట్ట పల్లి నర్సయ్య పదవి విరమణ సంర్భంగా సన్మా నించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి బీవీ రమణరావు, మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ ఉన్నారు.

వృద్ధుడి మృతి

ఖానాపూర్, ఆగస్టు 29: ఖానాపూర్ పట్టణంలోని శివాజీనగర్ కాలనీకి చెందిన మునుగురి వెంకటేశ్ (60) గురువారం ప్రమాదవశాత్తు సదర్‌మాట్ కెనాల్‌లో పడి మృతి చెందినట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు. అంబేద్కర్‌నగర్-శివాజీనగర్ కాలనీల మధ్యలో ఉన్న బ్రిడ్జిపై కుర్చోని ఉండగా ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. గమనించిన స్థాని కులు కెనాల్ నుంచి బయటికి తీసి ప్రభుత్వ దవ ఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్దారించారు. మృతుడి అన్న కుమా రుడు మునుగురి భూమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ అన్నారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

నర్సాపూర్ (జి), ఆగస్టు 29 : భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను గురువారం రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటి పారుదల శాఖ అధికా రులు పరిశీలించారు. మండల కేంద్రంలోని నర్సాపూర్‌లో 55, 56 సర్వే నంబరు, నసీరా బాద్ శివారులో 255 సర్వే నంబరు, రాంపూర్ లోని 774 సర్వే నంబరులో గాగల ఎల్ఆర్ఎస్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న ప్లాట్లను పరిశీలించి క్రమబద్ధీకరణకు ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో తిరుపతి రెడ్డి, ఆర్ఐ వేణుగోపాల్, ఏఈ గంగాధర్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ముథోల్, ఆగస్టు 29 : మండల కేంద్రమైన ముథోల్‌లోని రభీంద్ర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ నేరాలపై బాసర ట్రిపుల్ ఐటీ ఎస్ఐ పుష్పవతి, ముథోల్ పోలీస్‌స్టేషన్ మహిళా కానిస్టేబుల్ రాజమణిలు గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులు జాగ్రత్తగా ఉండి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్ పోతన్న యాదవ్, భీంరావు దేశాయ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

బోథ్, ఆగస్టు 29 : మండలంలోని కస్గుట్ట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల రాజేందర్ తండ్రి ఆకుల నడ్పన్న గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జ